క్లుప్తంగా

హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ నిర్వహిస్తున్న తండావాసులు

రామాయంపేట(మెదక్): పట్టణంలోని తండాలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి శుక్రవారం తండావాసులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దాత రాములు నాయక్‌ను తండావాసులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు యుగంధర్‌రావు, తండావాసులు, ఇతరులు పాల్గొన్నారు.

నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి



ఫైజాబాద్‌లో నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న ఎంపీఓ శరత్‌కుమార్

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రతీ పౌరుడు తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని ఎంపీఓ శరత్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామంలో డ్రైడే - ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షకాలం సీజన్‌లో ఇంట్లో ఉన్న డ్రమ్ములు, టైర్లు, పాడేసిన కొబ్బరిబొండాలు, ఖాళీ సీసాలు, పాడైన కూలర్లల్లో నీటి నిల్వ అయ్యేందుకు అవకాశం ఉంటుందని, ఆ నీటిని ఎప్పటికప్పుడు పారబోయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు శుక్రవారం కోరారు. దోమల కారణంగా రాత్రిల్లో కునుకులేకుండా పోయిందని వాపోయారు. దోమకాటుతో ఏ రోగం వస్తుందేమోనని భయాందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాయిలాపూర్ తండాలో..



రాయిలాపూర్ తండాలో నీటితొట్టిని శుభ్రం చేయిస్తున్న వైద్య సిబ్బంది

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో డ్రైడే- ఫ్రైడే నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల కార్యదర్శులు, వైద్యసిబ్బంది నిల్వ ఉన్న నీటితొట్లు, తదితర వాటిని శుభ్రం చేయాలని గ్రామస్తులకు సూచించారు. తద్వారా దోమలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చన్నారు.

ఝాన్సీలక్ష్మీబాయి విగ్రహ ప్రతిష్ఠ



భూమి పూజ చేస్తున్న దుర్గా వాహిని సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో దుర్గవాహిని విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహ ప్రతిష్ఠ భూమి పూజను శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని దుర్గా వాహిని మహిళా సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ఏక కాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిరుపేద రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసినందుకు ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో రైతులకు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.



చాకరిమెట్లలో వరలక్ష్మీ అవతారంలో సరస్వతీమాత



పెద్దశంకరంపేటలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు

సౌభాగ్య లక్ష్మి రావమ్మా..

సామూహిక వరలక్ష్మి వ్రతాలు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో సరస్వతి శిశుమందిర్‌లో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. దీంతో పాటు మహిళలు తమ ఇళ్ల వద్ద లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేసి, మహిళలకు వాయినాలు ఇచ్చారు. పాఠశాల ఆధ్వర్యంలో మహిళలకు తీర్థప్రసాదాలను అందజేశారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాల్లో శ్రావణమాస సందడి నెలకొంది. శివ్వంపేటలోని సంతోషిణీమాత ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి, ఒడిబియ్యం సమర్పించారు. చాకరిమెట్లలో సరస్వతీమాత భక్తులకు వరలక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చింది. ఆలయ పండితులు శ్రీ సూక్త అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు.

ప్రతీ ఒక్కరిలో భక్తిభావం ఉండాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రతీ ఒక్కరిలో భక్తిభావం ఉండాలని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని టీటీడీ జిల్లా ఉపన్యాసకుడు కొన్యాల రాంరెడ్డి అన్నారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని మండలంలోని జగ్గంపేట గ్రామంలోని హనుమాన్ ఆలయంలో టీటీడీ ఆధ్వర్యంలో గోపూజ, సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్గంపేట గ్రామంలో మూడురోజులుగా శ్రావణమాస భజనలు, ఉపన్యాసలు, ప్రత్యేకపూజలు నిర్వహించామన్నారు. గ్రామస్తుల సహకారం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో అర్చకుడు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ మాంతప్ప, గ్రామ పెద్దలు నాగిరెడ్డి, సిద్ధాగౌడ్, పాండురంగారెడ్డి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జగ్గంపేటలో గోపూజ చేస్తున్న గ్రామస్తులు



కొల్చారం(నర్సాపూర్): పైతరలో ..

టేక్మాల్(మెదక్): మండలంలోని అన్ని గ్రామాల్లో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. మండలంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి.

చేగుంటలో..

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటతో పాటు పలు గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు.



శివ్వంపేట(నర్సాపూర్): జగ్గంపేటలో వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు



చేగుంటలో ..



కౌడిపల్లిలో వాయినాలు అందిస్తున్న మహిళ



అల్లాదుర్గంలో వరలక్ష్మి మాత



టేక్మాల్‌లో పసుపుకుంకుమ ఇస్తున్న మహిళలు

బిజ్జిపూర్ గ్రామస్తుల ఆందోళన

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామంలో కొలువైన దుర్గమ్మ ఆలయానికి వెళ్లేందుకు గుర్తించిన దారిని వివాదాస్పదం చేయడంపై మండల పరిధిలోని బిజ్జిపూర్ గ్రామస్తులు శుక్రవారం ఆందోళన చేశారు. 20 రోజుల క్రితం రెవెన్యూ సిబ్బంది దుర్గమ్మ ఆలయంతో పాటు, వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు దారిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామస్తులు గత ఆదివారం బోనాల ఉత్సవాల సందర్భంగా గుర్తించిన ఆలయ దారిలో మొరంపోసి చదును చేశారు. అధికారులు ఆలయ దారి కోసం గుర్తించిన పట్టా భూమికి సంబంధించి ఇద్దరు వ్యక్తులు ఉండడంతో ఒకరి భూమిలో నుంచి దారి ఏర్పాటు చేశారని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఆర్ఐ కిషన్ గ్రామానికి చేరుకొని విచారణ చేశారు. గతంలో ఆలయానికి గుర్తించిన 30 ఫీట్ల దారి అలాగే ఉంచాలని, భక్తుల మనోభావాలకు ఇబ్బందులు గురిచేయకూడదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌తో గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దారికి సంబంధించి ఇద్దరు పట్టాదారులు ఉన్నారని, వారిద్దరితో చర్చించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు



లాప్‌టాప్‌ను అందిస్తున్న నర్సింహారెడ్డి

పేద విద్యార్థికి లాప్‌టాప్ అందజేత

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన రాగుల సాయికుమార్ జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంకు సాధించాడు. కానీ పై చదువుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. దీంతో అతనికి క్యాప్షన్ సెక్యూరిటీ వారు నంద్యాల చంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 70,000 విలువ చేసే లాప్‌టాప్‌ను అందించారు. కార్యక్రమంలో హైదరాబాద్ డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి, రాగుల బాబు, నంద్యాల చంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, రాజేందర్ గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బస్సు రద్దుతో ఇబ్బందులు

నర్సాపూర్: పట్టణంలో పటాన్‌చెరు మార్గంలో ఆర్టీసీ బస్సును రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ మార్గంలో నర్సాపూర్ జిన్నారం, పటాన్‌చెరు మండలాల్లోని అనేక గ్రామాలను కలుపుతూ బస్సు నడిచేది. రెండు రోజులుగా రోడ్డు సరిగా లేదనే సాకుతో ఆర్టీసీ అధికారులు బస్సును రద్దు చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దు చేసిన బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

బస్సుల కోసం విద్యార్థుల ధర్నా



చిలప్‌చెడ్ ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విద్యార్థులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు మరోసారి ఆగ్రహించారు. శుక్రవారం మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో జోగిపేట్-నర్సాపూర్ ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఘటన స్థలానికి నర్సాపూర్ డిపో డీఎం వచ్చి, సమస్య పరిష్కరించే వరకు ధర్నా విరమించేదిలేదని భీష్మించుకు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలేజీకి వెళ్లేందుకు సమయానికి బస్సులు రాకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా చేశారు. విద్యార్థులు ఎంతసేపటికి రోడ్డుపై నుంచి లేవకపోవడంతో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు పండరి, నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు.

భారీ వర్షం.. ఇళ్లలోకి నీరు



భాగీర్థిపల్లిలో అలుగు పారుతున్న మత్తడి



సిద్దిపేట ప్రధాన రోడ్డుపై పారుతున్న వరద నీరు

రామాయంపేట(మెదక్): పట్టణంలో శుక్రవారం భారీవర్షం కురిసింది. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్కలబస్తీలో ఇళ్లలోకి నీరు చేరి దుస్తులు, బియ్యం తడిసిపోయాయి. అలాగే రహదారులపై నీటితో చెరువును తలపించాయి. దీంతో కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఇళ్లలో చేరిన వరద నీటిని తోడేసుకున్నారు.

అలుగు పారుతున్న మత్తడి

చిన్నశంకరంపేట(మెదక్): భారీవర్షంతో మండలంలోని భాగీర్థిపల్లి మత్తడి అలుగు పారుతుంది. మండలంలో భారీవర్షం పడడంతో వరదపెరిగింది. దీంతో మత్తడి నిండి అలుగుపారుతుంది. దీంతో గ్రామస్తులు మత్తడిని చూసేందుకు క్యూ కట్టారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. రామాయపల్లి గ్రామంలో మూడు పూరాతన నివాస గృహాలు స్వల్పంగా కూలిపోయాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

మనోహరాబాద్(తూప్రాన్): రంగాయపల్లి, చెట్లగోరారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేయూతని అందిస్తామని ఎమ్ఎస్ అరగ్వాల్ పరిశ్రమ ప్రతినిధులు అన్నారు. శుక్రవారం రంగాయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో పలు అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎస్ఆర్ నిధులతో పాఠశాలల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. విద్యాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని పరిశ్రమ ఎగ్జీటీవ్ డైరెక్టర్ అగర్వాల్ అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్‌రావు, హెచ్ఎం సంజీవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో పరిశ్రమ ప్రతినిధులు

నర్సంపల్లిలో వివాహిత అదృశ్యం

తూప్రాన్: వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన మండలంలోని నర్సంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ-2 యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జింక రవి (మూగ)కి సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన అనితతో 18 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. ఈ నెల 14న తన పుట్టింటికి వెళ్లి వస్తానని తన కుమారుడి బైక్‌పై నాచారం బస్టాప్ వరకు వెళ్లి, అక్కడి నుంచి ఆటోలో ఇంటికి చేరుకున్నట్లు ఫోన్‌లో సమాచారం ఇచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. 15న ఉదయం తన పిల్లలు ఫోన్ చేయడంతో స్విచ్ ఆఫ్ వస్తుందన్నారు. అనుమానంతో తన పుట్టింటి వద్ద, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.



అనిత

వాజ్‌పేయి సేవలు మరువలేం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

మెదక్‌జోన్: దివంగత మాజీ ప్రధాని భారత రత్న అవార్డు గ్రహీత, వాజ్‌పేయి సేవలు మరువలేనివని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు ఎంఎల్ఎన్ రెడ్డి, ప్రసాద్, కాశీ నాథ్, సతీశ్, నాగరాజు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలో బీజేపీ నాయకులు మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి పంజా విజయకుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, శంకర్‌గౌడ్, పాల్గొన్నారు.



వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

సంక్షిప్త వార్తలు

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని టెంకటి గ్రామానికి చెందిన అశోక్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రేయారెడ్డి, కోణం అంజయ్య, విఠల్, ప్రశాంత్ సాగర్ తదితరులున్నారు.

◆ **దరఖాస్తులకు ఆహ్వానం**

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలలో 2024-25 విద్యా సంవత్సరానికి సబంధించి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో (ఎంపీసీ, బైపీసీ) పాఠశాలలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీలు ఉన్నాయని, సీట్ల భర్తీ కోసం అర్హత కలిగిన ఎస్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుచున్నామని ప్రిన్సిపాల్ ఫణికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు, తమ తల్లితండ్రులను తీసుకొని ఈ నెల 19న ఉదయం 9 గంటలకు కౌడిపల్లి పాఠశాలకు హాజరు కావాలన్నారు.

◆ **కులగణన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేయాలి**

నర్సాపూర్: కుల గణన చేసిన తర్వాతనే ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి కోరారు. రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేసి వర్గీకరణలో 57 ఎస్సీ ఉపకులాల వాటా స్పష్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

◆ **ప్రత్యేక అలంకరణలో నల్లపోచమ్మ**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తనికి నల్ల పోచమ్మను శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.

◆ **ట్రాన్స్‌ఫార్మర్ అయిల్, కాయిల్స్ చోరీ**

చిన్నశంకరంపేట(మెదక్): గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి అయిల్, కాయిల్స్ చోరీ చేసిన సంఘటన మండలంలోని ధరిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ధరిపల్లి గ్రామ ట్రాన్స్‌కో లైన్‌మెన్ భిక్షపతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షుడు హరికృష్ణ అన్నారు. మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్, నర్సింలు, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **వెల్దుర్తి బంద్**

వెల్దుర్తి(తూప్రాన్): బంగ్లాదేశ్ ఘటనలకు నిరసనగా శుక్రవారం వెల్దుర్తిలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వ్యాపారసంస్థలు ఇతర సంస్థలను స్వచ్ఛందంగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్ బజరంగ్‌దళ్ నాయకులు చంద్రకాంత్, ఆర్ఎస్ఎస్ కార్యకర్త పోచయ్య, బీజేవైఎం నాయకులు అనీల్, నవీన్, పవన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించాలి**

చిన్నశంకరంపేట(మెదక్): సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వారోత్సవాలను 18 నుంచి 25 వరకు నిర్వహించాలని గౌడ జనహక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి బాల్‌రాజ్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన నార్సింగిలో మాట్లాడుతూ.. గౌడ సంఘాల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని కోరారు.

◆ **కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అతని దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు గణేశ్, అరుణ్, ప్రభులింగం, నారాయణ, సత్తయ్య, తదితరులు ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన వారిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, తలారిమల్లేశ్, శేఖర్‌గౌడ్, కృష్ణ, కిష్టాగౌడ్, సింహం, యూత్ కాంగ్రెస్ మహేశ్ యాదవ్, రవితేజ, కార్యకర్తలు పాల్గొన్నారు.